సాక్షి

# కొత్త టీచర్లకు అక్టోబర్ 3 నుంచి జీతాలు చెల్లించాలి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఇటీవల డీఎస్సీలో ఎంపికైన టీచర్లకు అక్టోబర్ 3వ తేదీ నుంచి జీతాలు చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు స్వామి కణ్ణన్ కోరారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల డీఎస్సీలో ఎంపికైన టీచర్ల జీతాల విషయాన్ని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణయ్య, గిరిప్రసాద్ ఈ నెల 6న రాష్ట్ర ట్రెజరీ శాఖ జాయింట్ డైరెక్టర్‌ను కలిసి జీతాల విషయంపై చర్చించినట్టు వివరించారు. అక్టోబర్ 3 నుంచి జీతాలు చెల్లించేలా జిల్లా ట్రెజరీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు.

07/11/2025 | Mana Chittoor | Page : 9
Source : https://epaper.sakshi.com/